నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

బుధవారం 29 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 29, 2023
NIZAMABAD
పేజీలు : 16
PAGES

# ష్.. గప్‌చుప్

ఎన్నికల ప్రచారం ముగిసింది. నెలరోజులుగా మార్మోగిన మైకులు, డీజేలు మూగబోయాయి. రేపటి ఎన్నికల కోసం అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఇప్పటికే 144 సెక్షన్ అమలులోకి వచ్చింది. మద్యం షాపులు మూతబడ్డాయి. ఎన్నికల నేపథ్యంలో దాదాపు అన్ని దుకాణాల్లో మద్యం స్టాక్ ఖాళీ అయింది. పల్లెలు, పట్టణాలను చుట్టేసిన రాజకీయ నేతలు మంగళవారం సాయంత్రంతో ప్రచారం ముగించారు. అసలు సిసలైన పోల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి సారించారు.

– ఖలీల్‌వాడి, నవంబర్ 28



16

- ముగిసిన ఎన్నికల ప్రచారం
- అమలులోకి 144 సెక్షన్..
- మద్యం షాపులు బంద్.. స్టాక్ మొత్తం ఖాళీ
- రేపే ఎన్నికల సమరం
- ఏర్పాట్లలో యంత్రాంగం
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 13.65 లక్షల మంది

## ఖండాంతరాలకు
# తెలంగాణ ఖ్యాతి




- కేసీఆర్ పరిపాలనతోనే ప్రత్యేక గుర్తింపు
- రాష్ట్రంలో మళ్లీ కేసీఆరే అధికారంలోకి వస్తారు
- స్వపరిపాలనతో యువతకు బంగారు భవిష్యత్తు
- ఐటీ విస్తరణలో నిజామాబాద్‌పై నాది ప్రత్యేక శ్రద్ధ
- 52 దేశాల ఎన్ఆర్ఐ ప్రతినిధులతో ఎన్నికల ప్రచారం
- 'నమస్తే తెలంగాణ'తో బీఆర్ఎస్ గ్లోబల్ ఎన్ఆర్ఐ కో-ఆర్డినేటర్ మహేశ్ బిగాల

-15 లో..

24 గంటల కరెంట్ ఉండదు..

# కాంగ్రెసొస్తే ఖతమే..



లోపలి పేజీల్లో

- నీళ్లుండవు.. పంటలు పండవు
- భూమి విలువ పడిపోవడం ఖాయం
- అభద్రతాభావంలో రైతాంగం
- హస్తాన్ని నమ్మేది లేదంటున్న కర్షకలోకం

'తొమ్మిదిన్నరేండ్ల దినంల ఎవుసం ఎంతో మంచిగైంది. సర్కారు అన్నితీర్ల సాయం జేసుడుతోడి సంతోషంగా ఉన్నాం. పెట్టుబడికి పైసలియ్యవట్టె. పుల్లుగా కరెంటియ్యవట్టె. పండించిన పంటల్ని కొనవట్టె. గింతకంటే మంచిగా ఏ సర్కారోళ్లు చూసుకుంటరు. మునుపు కాంగ్రెసోళ్ల దినంల మస్తు తిప్పలువడ్డం. కరెంట్ ఇయ్యలె. నీళ్లు ఇయ్యలె. మద్దతు ధర ఇయ్యలె. గంటెందుకు భూముల పంచాయితీ వడ్తె తిరిగి తిరిగి కాళ్లరుగుతుండె తప్పితే దేకిసోడు లేకుండె. ఇయ్యాళ భూ పంచాయితీల్లేవు. కరెంట్ కోతల్లేవు. భూమిని నమ్ముకుని బతికేటోళ్లం. కాయకష్టాన్ని నమ్ముకున్నోళ్లం. మాకు మంచి జేసిన కేసీఆర్ సారును మరువం' అని రైతులు స్పష్టం చేస్తున్నారు. కాంగ్రెస్ వస్తే ఏం జరుగుతుందో తమకు ఎరుకేనని, ఆ పార్టీని నమ్మబోమని స్పష్టం చేస్తున్నారు.

## కాంగ్రెస్, బీజేపీల
# విష ప్రచారాన్ని నమ్మొద్దు



రోడ్‌షోకు వచ్చిన అశేష జనవాహినిని ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ కవిత, పక్కన బిగాల



- గణేశ్‌గుప్తాను గెలిపిద్దాం.. నగరాన్ని కాపాడుకుందాం
- పదేండ్లుగా ప్రశాంతంగా ఇందూరు
- కాంగ్రెస్‌వన్నీ ఆచరణకు సాధ్యం కాని హామీలు
- రోడ్‌షోలో ఎమ్మెల్సీ కవిత, బిగాల గణేశ్‌గుప్తా

నగరం మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తాను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. పదేండ్లుగా నగరం ప్రశాంతంగా ఉందని..కండ్ల ముందే అభివృద్ధి కనిపిస్తున్నదన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై ఓట్లు దండుకోవడానికి కుట్రలకు తెరలేపారన్నారు. దుష్ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. కాంగ్రెస్ ఆచరణకు సాధ్యం కాని హామీలను గుప్పిస్తున్నదన్నారు. ఇప్పటికే కర్ణాటక రాష్ట్రంలో హామీలను అమలు చేయలేక చేతులెత్తేసిందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిన గణేశ్ గుప్తాను మరోసారి ఆశీర్వదించాలన్నారు.

వివరాలు 16లో

–ఖలీల్‌వాడి, నవంబర్ 28